బీఆర్ఎస్‌లోకి వలసల పరంపర

హన్వాడ, మే 12: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో బీఆర్ఎస్‌లోకి వలసలు ప్రారంభమయ్యాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఫ్రీ బస్సు మాత్రమే పూర్తిస్థాయిలో అమలు చేశారు. ఇక రైతు రుణమాఫీ, పంట పెట్టుబడి, రూ 500లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయారు. ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకపోవడంతో గ్రామ స్థాయిలో ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత ఏర్పడింది. దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇతర పార్టీలపై మొగ్గు చూపుతున్నారు. ఇటీవల నలుగురు మాజీ సర్పంచులతోపాటు వివిధ గ్రామాల పార్టీల నాయకులు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇక చాలామంది బీఆర్ఎస్‌లో చేరేందుకు మండల పార్టీ ముఖ్య నాయకులతో మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం.

మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు(ఫైల్)

దోచేద్దాం

- ఇండ్ల తాళాలు విరగ్గొట్టి వరుస చోరీలు
- పాలమూరులో అర్ధరాత్రి దొంగల సంచారం
- కనిపించని పోలీసుల గస్తీ, పెట్రోలింగ్ వాహనాలు

మహ బూబ్‌నగర్, మే 12: జిల్లాలో వరుస చోరీలతో జనం బెంబేలెత్తుతున్నారు. జిల్లా కేంద్రంలో ఓ గుర్తుతెలియని దొంగ రాత్రివేళ్లలో యథేచ్ఛగా ఇంట్లోకి దూకి చోరీకి పాల్పడేందుకు వెళ్తున్న సీసీటీవీ ఫుటేజీని చూసి అక్కడి స్థానికులు భయపడుతున్నారు. పాలమూరు జిల్లా కేంద్రంలోని మర్లులో నివాసముంటున్న ఓ వ్యక్తి తన ఇంటికి తాళం వేసి శిక్షణకు వెళ్తే.. ఆయన ఇంటితాళం విరగ్గొట్టి రాత్రివేళ్లలో ఇంట్లోకి చొరబడి ఇంట్లో ఉన్నదంతా దోచుకెళ్లిన ఘటన ఇటీవల చోట్టుచేసుకున్నది. అలాగే పద్మావతికాలనీలో వరుసగా పక్కపక్కన ఇంట్లో కూడా చోరీ ఘటన చోటుచేసుకున్నది. ఇంట్లో విలువైన వస్తువులు 10 తులాల బంగారం, నగదు గుర్తుతెలియని దొంగలు చోరీకి పాల్పడ్డారు. మహ బూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఒకేరోజు మూడ్లిళ్లలో చోరీ జరిగింది. ఇంత జరుగుతున్నా పోలీసుల నిఘా, పెట్రోలింగ్ బందోబస్తు వైఫల్యం కని పిస్తుంది.

◆ వరుస దొంగతనాలు అటు ప్రజలు, ఇటు పోలీసులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఇంటికి తాళం వేసి ఊరికి వేళ్తే చాలు దొంగలు పడుతున్నారు. జిల్లా కేంద్రంతోపాటు జడ్చర్ల, భూత్పూర్, నారాయణ పేట ప్రాంతాల్లో దొంగతనాలు అధికంగా జరుగుతున్నాయి. వేసవిలో ప్రజలు దైవదర్శనాలు, విహారయాత్రలు, బంధువుల ఇళ్లకు వెళ్తుంటారు. ఇదే అదనుగా భావించి దొంగతనాలకు పాల్పడుతుంటారు.

◆ దొంగతనాలు జిల్లాలో నిత్యం ఎక్కడో ఓచోట జరుగుతూనే ఉన్నాయి. వాటిని అరికట్ట డానికి పోలీసులు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా పూర్తి స్థాయిలో అడ్డుకోలేక పోతున్నారు. దీనికితోడు చైన్‌స్నాచింగ్, సైబర్ నేరాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం వేసవి సెల వులు ఉండడం, మరి కొద్ది రోజుల్లో బడులు తెరవనుండడంతో చాలామంది పుణ్యక్షేత్రాలకు వెళ్తుం టారు. దీన్ని ఆసరా చేసుకుని దొంగలు రెచ్చిపోయే అవకాశం లేదు. జిల్లా కేంద్రంతో పాటు మహ బూబ్‌నగర్ మండలంలోనూ దొంగతనాలు జరుగుతున్నాయి. ఎండలకు ఉక్కపోత భరిం చలేక గ్రామాల్లో ఇంటిబయట మిద్దెల మీద నిద్రిస్తున్నప్పుడు దొంగలు నగలను అపహరించే ఆవకాశం ఉంది. ఈ విషయంలో జాగ్రత్తలు పాటించాలి. ఇంట్లో విలువైన వస్తువులు పెట్టి మిద్దెలపై పడుకుంటే ఇంట్లో దొంగలు పడే అవకాశం లేక పోతేదు.

ఇటీవల జిల్లా కేంద్రంలోని పద్మావతికాలనీలో అర్ధరాత్రి ఇద్దరు దొంగలు ఓ ఇంట్లో చోరీకి పాల్పడి వెళ్తున్న సీసీటీవీ ఫుటేజ్

విలువైన వస్తువులు ఇంట్లో ఉంచొద్దు

సెలవుల్లో ఊరెళ్లేవారు ఇంట్లో విలువైన వస్తువులను పెట్టొద్దు. అలా వెళ్లిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలి. లేదంటే లాకర్‌లో బంగారు నగలను భద్రపరుచుకోవాలి. డబ్బు, నగలు పోగొట్టుకుని బాధప డేన్నా.. ముందు జాగ్రత్తలు తీసుకుంటే నష్టాన్ని నివారించుకోవచ్చు. పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని కార్లలో వెళ్లేవారు డ్రైవర్ల గురించి ముందుగా తెలుసుకోవాలి. వారి బ్యాక్‌గ్రౌండ్ తెలుసుకుని ప్రయాణిస్తే బావుటుంది. కొత్తవారిని నమ్మి ప్రయాణం చేయొద్దు. కాలనీ, అపార్టమెంట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. పోలీసుల గస్తీ, పెంట్రోలింగ్ బృందాలను పెంచాం. అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే డయల్ 100కు సమాచారం అందిం చండి.

- జానకి, ఎస్పీ, పాలమూరు

బాధిత కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే ఆల పరామర్శ


వెంకటేశ్వర్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), మే 12: కౌకుంట్ల మండలం అప్పంపల్లికి చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ అశోక్‌రెడ్డి సోదరుడు కొత్తకాపు వెంకటేశ్వర్ రెడ్డి ఇటీవల మృతిచెందాడు. సోమవారం ఆయన దశదినకర్మ నిర్వ హించగా.. మాజీ ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్‌రెడ్డి హాజరై వెంక టేశ్వర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌకుంట్ల మండలాధ్యక్షుడు చందు గౌడ్, మాజీ ఎంపీపీ హర్షవర్ధన్ రెడ్డి, కౌకుంట్ల, చింతకుంట మండల నాయకులు పాల్గొన్నారు.

పోలీసు కార్యాలయంలో ఫిర్యాదుల స్వీకరణ

మహబూబ్‌నగర్, మే 12: న్యాయం కోసం వచ్చే బాధితుల నుంచి ఫిర్యాదులు ప్రతిసోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో స్వీకరిస్తున్నట్లు ఎస్పీ డి.జానకి తెలిపారు. సోమవారం ఫిర్యాదుల దినోత్సవంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి మొత్తం 14 ఫిర్యాదులు స్వీకరించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుదారులతో అధికారులు మర్యాదపూర్వకంగా వినతులను స్వీకరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్టపరంగా న్యాయం జరిగేలా చూడాలని తెలిపారు.

పదోన్నతితో మరింత బాధ్యత: ఎస్పీ

నారాయణపేట, మే 12 : పదోన్నతి ఉత్సాహంతో పాటు బాధ్యతను పెంచుతుందని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ తెలిపారు. దామరగిద్ద పోలీస్ స్టేషన్‌లో హెడ్ కాన్స్టేబుల్‌గా పనిచేస్తున్న సురేశ్ ఏఎస్సైగా పదోన్నతి పొందారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ మర్యాద పూర్వకంగా కలిసారు. ఎస్పీ ప్రమోషన్ పొందిన సురేశ్‌ను వన్‌స్టార్ అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మంచిసేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్‌హక్ తదితరులు ఉన్నారు.

భూ సమస్యలు సమన్వయంతో పరిష్కరించుకోవాలి

నారాయణపేట, మే 12 : భూ తగాదాలకు సంబంధించిన సమస్యలు సంబంధిత రెవన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పరిష్కరించుకోవాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 11ఫిర్యాదులు అందాయి. బాధితులతో ఫిర్యాదులు నేరుగా స్వీకరించిన ఎస్పీ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అర్జీలను చట్టప్రకారం పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్‌లో ఆదేశించారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు అందిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, బాధితులకు తప్పకుండా రసీదు, ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వాలని పోలీసులకు సూచించారు. ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంటే అందుకు సంబంధించిన సమాచారాన్ని ఫిర్యాదుదారులకు తెలపాలన్నారు.

పాలమూరు ప్రాశస్త్యం ప్రతిబింబించాలి

- 16న ప్రపంచ సుందరీమణుల రాకకు పటిష్ట ఏర్పాట్లు
- అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, మే 12: ప్రపంచ వ్యాప్తంగా పాలమూరు పాశస్త్యం ప్రతిబింబించాలని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ అధికారులకు సూచించారు. ఈనెల 16న ప్రపంచ సుందరీమణుల పోటీల్లో పాల్గొననున్న పోటీదారులు పిల్లలమర్రిని సందర్శించనున్న నేపథ్యంలో సోమవారం అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, ఎస్పీ జానకి, సంబంధిత అధికారులు పిల్లలమర్రిలో ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. 750ఎండ్లకు పైగా చరిత్ర కలిగిన పిల్లలమర్రి పాలమూరుకే తలమానికమన్నారు. సుందరీమణులు కళ్లకు కట్టేలా చరిత్రకు సంబంధించిన అంశాలు ప్రస్పుటించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పటిష్ట భద్రతతోపాటు బందోబస్తు చర్యలపై సమీక్షించారు. ప్రతి అంశం అత్యంత కీలకం కానుందని, ఈ విషయంలో అధికారులు ఏమరపాటుకు తావులేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలన్నారు. జిల్లా యంత్రాంగం ఎవరికి కేటాయించిన బాధ్యతలు వారు వందశాతం నిక్కచ్చిగా నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పిల్లలమర్రిలో అధికారులతో సమీక్షిస్తున్న అదనపు కలెక్టర్, ఎస్పీ

ఫిర్యాదులకు సత్వర పరిష్కారం

సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు స్వీకరించారు. మొత్తం 96 అర్జీలు అందాయి. వీటి పరిష్కారంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని పేర్కొన్నారు.

అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలపై

ఈనెల 22 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లి మెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులు చేపట్టాల్సిన అంశాలు వివరించి పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో ఆర్డీవో నవీన్‌కుమార్, నగర పాలక కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, డీఐఈవో కౌసర్‌జహాన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు పాలిసెట్ ప్రవేశపరీక్ష

నారాయణపేట రూరల్, మే 12 : రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో మూడు సంవత్సరాల ఇంజినీరింగ్ డిప్లమా కోర్సుతో పాటు, వ్యవసాయ డిప్లమా వెటర్నరి డిప్లమాల ప్రవేశాల కోసం నేడు ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నామని జిల్లా పాలిసెట్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలో నారాయణపేటలో 3, కోస్గిలో 2 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పేటలోని సీఎంఆర్ డిగ్రీ కళాశాలలో 511 మంది, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 240 మంది, బ్రిలియంట్ స్కూల్‌లో 240 మంది విద్యార్థులను కేటాయించారు. కోస్గిలో పాలిటెక్నిక్ కళాశాలలో 240 మంది, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 151 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్ష కేంద్రానికి 9:30 గంటల వరకు చేరుకోవాలని 10 గంటల నుంచి పరీక్ష హాల్లోకి అనుమతిస్తామన్నారు. ఉదయం 11గంటల నుంచి 1:30 గంటల వరకు పరీక్ష జరగనుండగా, నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రాల్లో అనుమతించరన్నారు. పరీక్షలకు సంబంధించిన అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశామని కోఆర్డినేటర్ తెలిపారు.

ప్రెస్‌క్లబ్‌లో బోరు పనులు ప్రారంభం

మహ బూబ్‌నగర్, మే 12: మహ బూబ్‌నగర్ ప్రెస్‌క్లబ్ ఆవరణలో నూతనంగా తాగునీటి ఏర్పాటుకు బోరు పనులు ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నరేంద్రచారి, నరేందర్ గౌడ్ ప్రారంభించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డలోని ప్రెస్‌క్లబ్‌లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాలతో బోరు పనులకు పూజా చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చింతకాయల వెంకటేశ్, కోశాధికారి యాదయ్య, జాయింట్ సెక్రటరీ పుట్టపాగ సతీశ్‌కుమార్, ఈసీ మెంబర్స్ మోహన్‌దాస్, రాంకొండ, షాబుద్దీన్, ఆంధ్రజ్యోతి బ్యూరో రవీందర్ రెడ్డిపాల్గొన్నారు.

తండ్రిని చంపిన తనయుడు

నవాబ్‌పేట, మే 12: మండల కేంద్రానికి చెందిన ఎరుకలి బుచ్చయ్య(55) ను అతడి కుమారుడు ఎరుకలి యాదయ్య సోమవారం సాయంత్రం గొడ్డలితో నరికి చంపినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. నవాబ్‌పేటకు చెందిన ఎరుకలి యాదయ్యకు 3నెలల క్రితం పాల్కొండకు చెందిన అమ్మాయితో వివాహమైంది. పెద్దలు కుదుర్చిన వివాహం కాకపోవడంతో బుచ్చయ్య.. కోడలిని తరచూ మందలించేవాడు. సోమవారం కూడా బుచ్చయ్య కోడలిని తిట్టడంతో ఆగ్రహానికి గురైన యాదయ్య గొడ్డలితో తండ్రిని దారుణంగా నరికి హత్య చేశాడు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై విక్రమ్ వివరించారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి

ఊట్కూర్, మే 12 : చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులే చట్టాన్ని ఉల్లంఘించి అక్రమాలకు, అవినీతి పాల్పడి అక్రమ కట్టడాలకు అనుమతులు ఇస్తున్నారని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సలీం ఆరోపించారు. మండలంలోని బిజ్వారం గ్రామంలో అక్రమ కట్టడాలకు అనుమతులు ఇస్తున్న ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని సోమవారం తాసీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామస్తులతో కలిసి ధర్నా చేశారు. వెంటనే అవినీతి అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సీనీయర్ అసిస్టెంట్ రాఘవేంద్ర రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నరసింహ పాల్గొన్నారు.

సమ్మెను విజయవంతం చేయాలి

నారాయణపేట, మే 12 : ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం, టీయూసీఐ జిల్లా కార్యదర్శి నరసింహ కోరారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 20న జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో జరిగే నిరసన ప్రదర్శనల్లో రైతులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో నరహరి, వెంకటేశ్, కాశప్ప, సాయిబాబా పాల్గొన్నారు.

పంటపొలాలు కాపాడాలని ఫిర్యాదు

దేవరకద్ర, మే 12: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో రైతుల పంట పొలాలను కాపాడాలని బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ ఎంపీడీవో శ్రీనివాస్ రావు, తాసీల్దార్ కృష్ణయ్యకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ.. మండలంలోని బల్సుపల్లిలో ఉన్న క్రషర్ మిషన్ నిర్వాహకు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో వ్యక్తికి జైలు శిక్ష

మహ బూబ్‌నగర్, మే 12: మద్యం తాగి వాహనం నడిపిన ఓ వ్యక్తికి జిల్లా న్యాయస్థానం 5రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు ట్రాఫిక్ సీఐ భగవంత్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఎస్పీ జానకి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్‌లో ట్రాఫిక్ సీఐ భగవంత్‌రెడ్డి, ఇతర సిబ్బంది కలిసి డ్రంకన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో పట్టుబడిన నలుగురిపై గౌరవ న్యాయులైన 2వ జేఎఫ్‌సీఎం కోర్టు జడ్జి శశిధర్ విచారించి 5రోజులు జైలు శిక్ష విధించగా, మరో వ్యక్తికి రూ.2వేలు జరిమానా, మిగతా ఇద్దరికి ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున నగదు జరిమానా విధించారు.

జిల్లా ఆర్వీలతో సన్నాహక సమావేశం

నారాయణపేట రూరల్, మే 12 : పేట జిల్లాలోని ఉపాధ్యాయులకు నేడు 13వ తేది నుంచి యాదగిరి రోడ్‌లోని తెలంగాణ సాంఘీక సంక్షేమ పాఠశాల నారాయణపేటలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుడంతో సోమవారం జిల్లా రిసోర్స్ పర్సన్‌లతో డీఈవో గోవిందరాజులు, శిక్షణ కోఆర్డినేటర్ డైట్ లెక్చరర్ సిరాజుద్దీన్‌తో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. మొదటి విడతగా 13వ తేదీ నుంచి 17వ తేదీ వరకు 5రోజుల పాటు శిక్షణ కొనసాగనుందన్నారు. ఈ శిక్షణ ప్రతిరోజూ ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు కొనసాగనుండగా వారికి మధ్యాహ్న భోజనం అక్కడే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు షెడ్యూల్ ప్రకారం హాజరుకావాలని టీజీ స్కూల్ ఎడ్యూకేషన్‌యాప్ ద్వారా ఆన్‌లైన్ హాజరు నమోదు చేస్తున్నామన్నారు. వివిధ కేటగిరిలో జిల్లావ్యాప్తంగా 687మంది ఉపాధ్యాయులు శిక్షణలో పాల్గొంటలని వీరికి 26మంది డీఆర్సీలు శిక్షణ ఇచ్చామని తెలిపారు. శిక్షణకు గైర్హాజరైన ఉపాధ్యాయులపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

మోటార్ వెహికల్ చట్టం రద్దు చేయాలి

మహ బూబ్‌నగర్ అర్బన్, మే 12: మోటార్ వాహన చట్టం 2019ను రద్దు చేయాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ చౌరస్తా నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ఆటో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి కురుమూర్తి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐటీయూసీ జిల్లా కార్యదర్శి సురేశ్, బీఆర్‌టీయూ నాగేశ్, టీఎన్ టీయూసీ రాష్ట్ర నాయకులు వెంకటేశ్, టీఎన్ టీయూసీ నాయకులు పాల్గొన్నారు.

భవిత కేంద్రం పరిశీలన

జడ్చర్లటౌన్, మే 12: పట్టణంలోని భవిత కేంద్రాన్ని సోమవారం జిల్లా విద్యాధికారి ప్రవీణ్‌కుమార్ పరిశీలించారు. భవిత ఫిజియోథెరపీ కేంద్రంలో ఫిజియో థెరపీ కోసం వచ్చిన చిన్నారులతో ఆయన మాట్లాడారు. పిల్లల ఆరోగ్య, మానసిక పరిస్థితులను పరిశీలించారు. భవిత కేంద్రంలో చిన్నారుల హాజరుశాతాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఈవో ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులందరూ గ్రామాల్లో దివ్యాంగ పిల్లలను గుర్తించి భవిత కేంద్రంలో చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో మంజులాదేవి, సీఎంవో బాలు యాబవ్, ఐఈఆర్పీ విజయ, సునీత, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్, ట్రాక్టర్ పట్టివేత

మద్దూర్(కొత్తపల్లి), మే 12 : అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్, టిప్పర్‌ను టాస్క్‌ఫోర్స్, పోలీసులు సోమవారం పట్టుకున్నారు. టిప్పర్ యజమాని కోయిల్‌కొండ మండలానికి చెందిన జయరాం, ట్రాక్టర్ యజమాని భూనీడ్‌కు చెందిన హన్మిరెడ్డిపై కేసునమోదు చేశారు. ట్రాక్టర్‌ను, టిప్పర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు.

కంపచెట్లను తొలగించాలి

జడ్చర్ల(మిడ్జిల్), మే 12: మిడ్జిల్ మండలం బోయిన్‌పల్లి నుంచి మల్లాపూర్–కొత్తూరుకు వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా కంపచెట్లు, ఇతర పిచ్చిమొక్కలు రోడ్డును కమ్మేసి ఉండడంతో వాహనదారులు, కాలినడకన వెళ్లే బాటసారులు తీవ్రబ్బందులు పడుతున్నారని కొప్పుల మధు అధికారులకు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణిలో ఈ విషయంపై ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. రోడ్డుకు ఇరువైపులా పెద్ద పెద్ద చెట్లు రోడ్డుపైకి వాలడంతో రెండు వాహనాలు వచ్చినప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాత్రివేళల్లో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, సంబంధిత అధికారులు స్పందించి చెట్లను తొలగించాలని కోరారు.

సత్వరమే పరిష్కరించాలి

నారాయణపేట టౌన్, మే 12 : ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 28 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో శైలేశ్, అధికారులు పాల్గొన్నారు.

సమస్య తెలుసుకుంటున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

పీయూ పరీక్షల నిర్వహణ అధికారిగా ప్రవీణ

నియామక ఉత్తర్వులు అందుకుంటున్న ప్రవీణ

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, మే 12: పాలమూరు యూనివర్సిటీ పరీక్షల నిర్వహణ అధికారిణిగా ప్రవీణను నియమిస్తూ పీయూ వైస్‌చాన్స్‌లర్ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బీసీ సెల్ డైరెక్టర్‌గా, ఎస్ఎస్ఎస్ సెల్ కోఆర్డినేటర్‌గా సేవలు అందిస్తున్న భౌతికశాస్త్రం విభాగానికి చెందిన ప్రవీణ సోమవారం సీవోఈగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమెను వైస్ చాన్స్‌లర్ శ్రీనివాస్, రిజిస్ట్రార్ రమేశ్‌బాబుతోపాటు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ పరీక్షలు

పీయూ పీజీ కాలేజీలో ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ 8వ సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. పరీక్షల నిర్వహణ అధికారిణి ప్రవీణ, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిని శాంతిప్రియ, చీఫ్ సూపరింటెండెంట్ మధుసూదన్‌రెడ్డితో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 15వ తేదీ నరుంచి బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీఎస్‌డబ్ల్యూ, బీఏ(ఎల్) (సీబీసీఎస్) డిగ్రీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాలనిర్ణయ పట్టిక (టైం టేబుల్) యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్లు పేర్కొన్నారు.

చెరువునీళ్లు తోడేస్తున్నారు..

మాగనూరు, మే 12 : చేపలకోసం చెరువులోని తూములు తెరిచి వృథాగా వదులుతున్నారని తాసీల్దార్ సురేశ్‌కుమార్‌కు సోమవారం గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల వివరాల మేరకు.. మండల కేంద్రంలోని గ్రామ పెద్దచెరువుకింద 400 ఎకరాల వరకు పంటలు సాగు చేస్తున్నారని, చెరువులో చేపలుపట్టడం కోసం నీళ్లను తూములు తెరిచి ఉంచి సాగునీరు ఖాళీ చేస్తున్నారని తెలిపారు. పంటలు కోతలు కోసి ధాన్యం కూడా అమ్ముకునే సమయంలో వృథాగా వదులుతున్నారని పేర్కొన్నారు. చేపలుపట్టే వారిని అడిగితే వాళ్లు ఎలాంటి సమాధానం ఇవ్వకుండా నీటిని తూముల తెరిచి వృథా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే తూములు మూసి సాగునీరు వృథాకాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

టీజీ ఎప్‌సెట్‌లో సత్తా

భూత్పూర్, మే 12: తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల్లో పట్టణంలోని రాజీవ్ స్వగృహకు చెందిన కుందేళ్ల సాయిశ్రీ 950ర్యాంక్ సాధించి రాష్ట్రస్థాయిలో సత్తాచాటింది. సోమవారం సాయిశ్రీ తల్లిదండ్రులు తిరుపతమ్మ–ప్రసాద్